నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

సోమవారం 05 జూన్ 2023

పోలీసుల పాత్ర కీలకం



బ్రిడ్జీ పైనుండి గౌరారం వాగులో పడ్డ కారు

మెకానిక్ సందీప్ మృతి

నవతెలంగాణ-మంగపేట

మంగపేట నర్సాపురం గ్రామాల మధ్య గౌరారంవాగుపై ఇటీవల నిర్మించిన కొత్త బ్రిడ్జీ పై నుండి కారు వేగం అదుపుతప్పి వాగులో పడిపోయిన ఘటనలో నర్సాపురం బోరు గ్రామానికి చెందిన నార సందీప్(32) అనే బైక్ మెకానిక్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్నం సుమారు 12.20 నిమిషాల సమయంలో సందీప్ తన స్వంతం కారులో మంగపేట నుండి తన ఇంటికి వెల్తున్న క్రమంలో కారు వేగం అదుపు తప్పి బ్రిడ్జీ ఎడమవైపు ఉన్న మూడు రెయిలింగ్ పోల్స్‌ను ఢీ కొట్టి గౌరారం వాగులో పడిపోయినట్లు తెలిపారు. బ్రిడ్జీ నిర్మాణం సమయంలో సుమారు 15 మీటర్ల లోతు 30 మీటర్ల వెడల్పుతో ఇసుకను తొలగించి కాంక్రీటు రాళ్లు వేయడంతో లోతుగా నీరు ఉండడంతో కారు వాగులో పడిపోవడంతోనే మునిగి సందీప్ మృతి చెందినట్లు తెలిపారు. కారు వాగులో పడిన పది నిమిషాల్లోనే మంగపేట, నర్సాపురం గ్రామాలకు చెందిన వందలాది మంది యువకులు ఘటనా స్థలానికి చేరుకుని గంటపాటు సహాయక చర్యలు చేపట్టి వాగులో మునిగిన కారును బయటకుతీసినప్పటికీ అప్పటికే సందీప్ మతి చెందాడు. సందీప్ మండల కేంద్రం కోమటిపల్లి రోడ్డులో ఐదు సంవత్సరాలుగా బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. మృతునికి భార్య పిల్లలున్నట్లు తెలిపారు. సందీప్ మృతితో ఆయన తల్లి తండ్రి తమ్ముల్ల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కర్ణాటక తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారం

టిపిసిసి సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ - శాయంపేట

కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే, తెలంగాణ రాష్ట్రంలో రిపీట్ అయి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌వికెకె ఫంక్షన్ హాలులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సత్యనారాయణరావు పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, నిరుద్యోగ భతి వంటి హామీలు అమలు పరచడంలో విఫలం చెందారని విమర్శించారు. రాష్ట్రంలో ఏం ప్రగతి సాధించారని దశాబ్ది ఉత్సవాల పేరిట రూ. 120 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టేలా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బుచ్చిరెడ్డి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా దూదిపాల బుచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మారపల్లి క్రాంతి, పోతు కష్ణమూర్తి, నిమ్మల రమేష్, ప్రధాన కార్యదర్శులుగా ఎండి వలి హైదర్, మారపల్లి రవీందర్, హింగె భాస్కర్, అధికార ప్రతినిధిగా చిందం రవి, కోశాధికారిగా శానం కుమారస్వామి ప్రచార కార్యదర్శిగా కుకిడి నాగేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జి ఎస్ ఆర్ ప్రకటించారు. ఐఎన్‌టియుసి మండల కార్మిక సంఘం అధ్యక్షులుగా మారపల్లి రాజేందర్, మండల బీసీ సెల్ అధ్యక్షునిగా లడే రాజకుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎండి స్వరూప, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా కోగీల జగన్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు వైనాల కుమారస్వామి, రఫీ, నిమ్మల రమేష్, సాంబయ్య, కష్ణమూర్తి, రమేష్, రాజు ప్రకాష్, కుమారస్వామి, కట్టయ్య శ్రీను పాల్గొన్నారు.



బీజేపీ పాలనను క్షేత్రస్థాయిలో వివరించాలి

కేంద్ర సహకార ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి బిఎల్ వర్మ

నవతెలంగాణ - ములుగు/వెంకటాపూర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్ల పూర్తయిందని, ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అందించిన సుపరిపాలనను క్షేత్రస్థాయిలో వివరించాలని కేంద్ర సహకార ఈశాన్య రాష్ట్రాల అభివద్ధి శాఖ మంత్రి బిఎల్ వర్మ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం మహాజన్ సంపర్క్ యోజన కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ములుగులో నిర్వహించిన సీనియర్ నాయకుల సమావేశంలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. మొదట ములుగు జిల్లాలోని జన సంఘ, బిజెపి సీనియర్ కార్యకర్తలను శాలువాలతో సన్మానించారు. మోడీ కృషితో దేశం నిరంతరం కొత్త రికార్డులను సష్టిస్తూ ప్రపంచానికి దారి చూపుతోందన్నారు. అణగారిన, దోపిడీకి గురవుతున్న ప్రజలను ప్రధాన స్రవంతితో అనుసంధానం చేయడమే కాకుండా వారికి సాధికారత కల్పించిందని అన్నారు. దేశంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. పూర్వ కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని తిరిగి పార్టీలోకి తీసుకొచ్చే పని చేపట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ములుగు నియోజకవర్గ గడ్డపై బీజేపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు.

రామప్ప అభివృద్ధికి కృషి చేస్తాం



రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు తీసుకురావడంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని బిఎల్ వర్మ అన్నారు. ఆదివారం రామప్ప దేవాలయాన్ని ఆయన సందర్శించి పూజలు చేశారు. రామప్ప శిల్ప విశేషాలను తెలుసుకున్నారు. అనంతరం మండ లంలోని బిజెపి సీనియర్ నాయకులను ప్రత్యేకంగా కలిసి పార్టీ అభివద్ధి కార్యక్ర మాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూక్య జవ హర్‌లాల్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రామప్ప దేవాలయానికి ప్రపంచ వ్యాప్తంగా వచ్చే సందర్శకుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జులా ప్రేమిందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు కట్ట సుధాకర్ రెడ్డి, ములుగు జిల్లా ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కష్ణవేణి నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కష్ణ, రాష్ట్ర రీఛార్జ్ అండ్ పాలసీ భూక్య రాజు నాయక్, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, నాయ కులు యాదగిరి, శోభన్, తిరుపతిరెడ్డి, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, దేవేందర్, వీరస్వామి, గూడెపు సంతోష్, వీరేందర్ ,తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర జలవనరుల సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్

ఘనంగా సురక్ష దినోత్సవం

నవతెలంగాణ - ములుగు

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తున్నారని రాష్ట్ర జలవనరుల సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ ప్రశంసించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలలో భాగంగా 3వ రోజు జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి బండారుపల్లి రోడ్డులో ఉన్న పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు సురక్షా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోలీస్ ర్యాలీ శోభాయ మానంగా సాగింది. రాష్ట్ర జలవనరుల సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, ఓఎస్ డి అశోక్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతిలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు యావత్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని అన్నారు. కోవిడ్ సంక్షోభం సమయంలోను తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి పోలీసులు వెన్నుముకగా నిలుస్తున్నారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ప్రాంతమైనా అభివద్ధి చెందాలంటే శాంతి భద్రతలు నెలకొని ఉండడం ఎంతో అవసరమని అన్నారు. అప్పుడే పర్యాటకపరంగా, పారిశ్రామికంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలు ఉంటుందన్నారు. నేటి సమాజంలో కొత్త కొత్త పద్ధతుల్లో నేరాలు చోటు చేసుకుంటుండగా, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పోలీసులు సైతం నేరాల నియంత్రణకు విశేషంగా కషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం పోలీస్ శాఖకు అధునాతన సదుపాయాలను సమకూరుస్తోందన్నారు. పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్, జిల్లా స్థాయిలోనూ కమాండ్ కంట్రోల్ స్టేషన్స్, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ వంటివి శాంతిభద్రతల పరిరక్షణకు ఉపయుక్తంగా నిలుస్తున్నాయని అన్నారు. హరితహారం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, అనేక సామాజిక కార్యక్రమాల్లోనూ పోలీసులు భాగస్వాములు అవుతున్నారని, పోలీసుల సేవలు గొప్పవని ప్రశంసించారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన సురక్ష దినోత్సవ సమావేశంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, ఆయుధాల గురించి సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమం అందరిని ఆకర్షించింది. పోలీసుల వివిధ విభాగాల్లో నిర్వహించిన విన్యాసాలను అతిథులు ఆసక్తిగా తిలకించారు. సాంస్కతిక సారథి కళాకారులు ఆటపాటలతో సభికులను అలరించారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, జెడ్పి సీఈఓ ప్రసన్న రాణి, డిపిఓ వెంకయ్య, డిడబ్ల్యూఓ ప్రేమలత, సబ్ రిజిస్టర్ తస్లీమా, ఏఎస్పీ సదానందం సీఐలు ఎస్సైలు సంబంధిత శాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వచ్చిన తర్వాత పోలిస్ వ్యవస్థ పటిష్టం

వరంగల్ సీపీ ఏవి రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పోలిస్ వ్యవస్థ మరింత పటిష్టంగా మారందని వరంగల్ సీపీ ఏవి రంగనాథ్ అన్నారు. వరంగల్ కమిషన రేట్ నుండి ఐడీ ఓసీ స్థలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మట్టేవాడ ఏసీపీ బోనాల కిషన్ అధ్యక్షతన తెలంగాణ సురక్షా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పెట్రో బ్లూ కోర్ట్స్ వాహనాల, డాగ్స్ ప్రదర్శన, కవాతు నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నన్నపు నేని నరేందర్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ,డీసీపీ భారీ,ఆర్డీవో మహేందర్ జీ,ఎనమాముల మార్కెట్ చేర్మెన్ దిడ్డి భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, హాజరయ్యా రు. తెలంగాణ వచ్చిన తరువాత పోలీసు వ్యవస్థలో గుణాత్మక మార్పులు వచ్చా యని,ఫ్రెండ్లి పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉన్నామని సీపీ అన్నారు. ప్రజలతో, బాధితులతో ఫ్రెండ్లి గా ఉండి వారికి న్యాయం చేస్తున్నామన్నా రు. సాంకేతిక పరిజ్ఞానంలో ముందుండి నేరస్తులను పట్టుకోవడానికి సులభంగా మారిందన్నారు దేశంలో ఉన్న మొత్తం సిసి కెమెరాల్లో 70శాతం తెలంగాణలోనే ఉన్నాయన్నారు. పోలీసు స్టేషన్లు కార్పొరేట్ స్థాయి బిల్డింగు ల మాదిరిగా మారాయని,లాకప్ డెత్స్ లేకుండా ఉండాలనే ఉదేశ్యం తో సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళుతున్నామన్నారు. అనంతరం కలెక్టర్ ఎ ప్రావీణ్య మాట్లాడుతూ నేడు మనం ఏర్పాటు చేసుకున్న సురక్షా దినోత్సవ వేడుక ప్రాంగణం ఒక హిస్టారిక్ గ్రౌండ్ అన్నారు. ఒకప్పుడు మహిళా ఉద్యోగులు నైట్ షిఫ్ట్ చేసి ఇంటికి వెళ్ళాలి అంటే బయపడే వారని కానీ నేడు ఆ పరిస్థితులు లేవన్నారు. తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ పోలీస్ అంటే ఇలా ఉండాలనే విదంగా సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతున్న పోలిస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ వచ్చిన తరువాత మంచి వాహనాలు,గొప్ప టెక్నాలజీ,పోలీస్ ఆరోగ్య రక్షణతో పాటు అన్ని రకాలుగా తెలంగాణ సర్కారు సహకరిస్తుందన్నారు. మామునూర్ అదనపు ఏసీపీ కపాకర్, సీఐ మల్లేష్, మిల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్, మట్టేవాడ సీఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోలిస్ శాఖలో ఘననీయమైన మార్పులకు శ్రీకారం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు

ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యంగా పోలీస్ వ్యవస్థ కృషి చేస్తోందని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫక్షన్ హాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవలలో భాగంగా పోలీస్ శాఖ, పోలీస్ కమిషనర్ ఏవి రంఘనాథ్ ఆధ్వర్యంలో చేపట్టిన సురక్ష దినోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే అరూరి హాజరై పోలీస్ వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను సైతం ఎదుర్కునేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉందని అన్నారు. పోలీస్ ఉద్యోగ నియామకాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్ట నిర్ణయాల వల్ల అరాచక శక్తులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని అన్నారు. దేశంలోనే అంతర్జా తీయ ప్రమాణలతో హైదరాబాద్‌లో పోలీస్ కామాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతికంగా పోలీసులకు సక్లిష్టమైన కేసులను సైతం పరిష్క రించడం జరుగుతుందని అన్నారు. 7సంవత్సరాలలో పోలీస్ శాఖలో 28వేల 277ఉద్యోగాలను భర్తీ చేయడమే కాకుండా అదనంగా 17వేల 516ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసినట్లు వివరించారు. డీసీసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, ఈస్ట్ జోన్ డీసీపీ





కరుణాకర్, ట్రైనీ ఐపీఎస్ అంకిత్, అడిషనల్ డీసీపీ సంజీవ్, మామునూర్ ఏసిపి కపాకర్, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, సిఐలు, ఎస్సైలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ వన్ స్థానంలో పోలీసు వ్యవస్థ

శాయంపేట : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక శాంతి భద్రత కల్పనలో నెంబర్ వన్ స్థానంలో పోలీసు వ్యవస్థ పని చేస్తుందని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం సురక్ష దినోత్సవం సమావేశం ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించగా జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే శాంతి భద్రతలు తగ్గిపోయి, నక్సలిజం పెరిగి మతతత్వం వస్తుందని విమర్శలు కురిపించారని, తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ డిజీలు అనురాగ్ శర్మ, మహేందర్రెడ్డితో మాట్లాడి పోలీసు వ్యవస్థను ప్రజలకు సన్నిహితం చేసి, ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమాలతో ప్రజలకు చేరువై, నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. పోలీసులు నేరాలను అరికట్టేందుకు 15 వేల వాహనాలను కొనుగోలు చేసి పోలీసు శాఖకు అందించారని గుర్తు చేశారు. నేరాలు నియంత్రించడం ప్రజలకు భరోసా కల్పించడం కట్టుదిట్టమైన భద్రత చర్యలు పోలీసులు చేస్తుండడంతో ఐటీ కంపెనీలు హైదరాబాద్ నగరంలో స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. మహిళలకు హెల్ప్ డెస్క్, షీ టీమ్స్, సీసీ కెమెరాలతో నేరస్తులను త్వరితగతిన పట్టుకోవడమే కాక నేరాల నియంత్రలకు పోలీసులు కషి చేస్తున్నారని కొనియాడారు. పరకాల ఏసీపీ జే. శివరామయ్య మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు చేరువై బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. పరకాల సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో 400 మంది యువతకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వైట్ కాలర్ క్రైమ్స్ రేటు తగ్గిస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ద్వారా నేరాల నియంత్రణ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి విడుదల చేశారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, తహసిల్దార్ చలమల్ల రాజు, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న భూపాలపల్లి

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపల్ అభివద్ధికి కేటీఆర్ సహకారంతో రూ.30 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అభివద్ధి పథంలో భూపాలపల్లి దూసుకుపోతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ అభివద్ధికి 30 కోట్ల నిధులు మంజూరైన సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఇటీవల భూపాలపల్లి మున్సిపాలిటీకి 50కోట్ల నిధులను మంజూరు చేస్తానని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, ఆమేరకు ముందుగా రూ.30కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రూ.5కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి ఓసీ జంక్షన్ వరకు బీటీ రోడ్డు,సైడ్ కాలువలు మరియు సెంటర్ లైటింగ్ పనులకు నిధులు కేటాయించారు. రూ.80లక్షలతో బాంబుల గడ్డ సింగరేణి ప్రధాన రహదారి నుంచి డంపింగ్ యార్డ్ వరకు అంతర్గత రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రూ.1.50కోట్లతో భాస్కర గడ్డ ప్రధాన దారి నుంచి వేశాలపల్లి వరకు అంతర్గత రోడ్డు



నిర్మాణ పనులకు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. రూ.1.75కోట్లతో సీసీ సైడ్ డ్రైన్ నిర్మాణం రామాలయం నుంచి కెటికె 5 ఇంక్లైన్ వరకు, అదేవిధంగా రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం గాంధీ కాలేజీ నుంచి జంగెడు రోడ్డు వరకు, రూ.2 కోట్లతో కాశింపల్లి కట్టు కాలువ మీదుగా పెద్ద పోచమ్మ దేవాలయం వరకు బ్రిడ్జ్ తో కూడిన బీటీ రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. రూ.4 కోట్లతో మినీ స్టేడియం బ్యాలెన్స్, ఆడిటోరియం పనులకు కేటాయించి పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రూ. 4 కోట్లతో ఐవీఎస్ఎంసీ మిగిలిన పనులకి కేటాయించి, రూ.50 లక్షలతో బీసీ కాలనీసీసీ డ్రైన్ ల నిర్మాణం పనుల పూర్తి చేయాలని కోరారు. రూ.2.50 కోట్లతో మిగిలిన పిల్లోని పల్లి నుంచి కొంపల్లి వరకు రోడ్డు వెడల్పు,సెంటర్ లైటింగ్, సైడ్ డ్రైన్‌ల నిర్మాణ పనులకు కేటాయింపులు జరిగాయని వివరించారు. రూ.45 లక్షలతో మహబూబ్ పల్లి వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.50 లక్షలతో పుల్లూరు రామయ్యపల్లి వార్డులో అంతర్గ త రోడ్డు నిర్మాణ పనులకు కేటాయింపు చేసి మొత్తం 30 కోట్లతో పట్టణాన్ని అన్ని విధాల అభివద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ 30 కోట్లకు కేటాయించిన అభివద్ధి పనులను వెంటనే జిల్లా కలెక్టర్ ద్వారా పిలిచి అభివద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు బద్ధి సమ్మయ్య, నూనె రాజు, జక్కం రవికుమార్, సజ్జనపు స్వామి, చల్ల రేణుక, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ దినపత్రిక

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిల

సమన్వయంతో ముందుకు సాగాలి..

వరంగల్ ఉమ్మడి జిల్లా రీజనల్ మేనేజర్ దేవేందర్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పేదప్రజల సమస్యలపై నిరం తరం పోరాడుతూ ప్రశ్నించే గొంతుక 'నవతెలంగాణ' పత్రిక మాత్రమేనని ఈ పత్రికను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నవతెలంగాణ విలేకరులు సిపిఐ (ఎం) పార్టీ ప్రజాసంఘాల నాయకుల నవ తెలంగాణ క్యాంపెయిన్ ఉమ్మడి సమావేశానికి నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా... నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజనల్ మేనేజర్ దేవేందర్ రావు తో కలిసి సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ.... దాదాపు మీడియా అంతా కార్పోరేట్ కబంధహస్తాల్లో ఉందని కేవలం కార్మిక పే ద బడుగు, బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువచ్చేది 'నవతెలంగాణ' మాత్రమే అన్నారు. కాబట్టి నవతెలంగాణ పత్రికన ప్రతి ఒక్కరు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పత్రిక సర్క్యులేషన్ పెంచడానికి మండలాల వారీగా కమిటీలు పూర్తి బా ధ్యత తీసుకుని అనుకున్న లక్ష్యం సాధించాలని కోరారు. గత సమావేశం నుండి ఇప్పటివరకు సుమారు 50 పేపర్లు జిల్లా వ్యాప్తంగా చందాలు అయ్యాయని జిల్లా కేంద్రంలో 33 పత్రికలు కొనసాగుతున్నాయన్నారు. ఈనెల 15 వరకు 'నవతెలంగాణ' పత్రిక స ర్క్యులేషన్ పెంచడానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టా మని పార్టీ బాధ్యులు విలేకరులు సమన్వయంతో పత్రిక సర్క్యులేషన్ పెంచాలని కోరారు. నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ మేనేజర్ దేవేందర్ రావు మాట్లాడుతూ.. జిల్లాలోని ఆయా మండలాల విలేకరులు, పార్టీ బాధ్యులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. కరోనా కష్టకాలంలో సైతం పత్రిక ముందుకు సాగుతుందని రానున్న ఎన్నికల దష్ట్యా మన గలాన్ని వినిపించేందుకు సర్క్యులేషన్ ముఖ్యమైందన్నారు. ప్రతి మండలంలో 25 పేపర్లకు తగ్గకుండా చందాలు చేర్పించాలని సూచించారు. విలేకరులతోపాటు పార్టీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు చందాదారులను చేర్పించి అభివద్ధికి తోడ్పడాలన్నారు.సమిష్టి కషితో ప్రస్తుతం పత్రిక విజయవంతంగా నడిపించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 33 సంవత్సరం చందాలు కావడం అభినందనీయమని కొనియాడారు. పత్రికా చందాలు మరింత పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా జిల్లా ఇన్చార్జి సాధన పల్లి సుధాకర్, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొలం రాజేందర్,జిల్లా కమిటీ సభ్యులు, సకినాలా మల్లయ్య,గుర్రం దేవేందర్,అత్కురి.శ్రీకాంత్, పార్టీ సభ్యులు శ్రవణ్,నరేష్,రవికుమార్, రమేష్, ప్రీతి, నవతెలంగాణ విలేకరులు దూలం కుమారస్వామి, కాట్రేవుల లచ్చయ్య, కుమార్ యాదవ్, రహీం పాషా, వెల్దండ సత్యనారాయణ, రహీం, గోనె సుధాకర్, సజన్, తదితరులు పాల్గొన్నారు.



శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా సురక్ష దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ దివాకరతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవ్వాన్ని జయశంకర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. బ్లూ కోల్ట్ పెట్రో కార్స్ పెట్రోల్ ర్యాలీని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ దివాకరతో కలిసి ఎస్పీ సురేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచారని అన్నారు. తెలంగాణ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసు వ్యవస్థకు గత ప్రభుత్వాల నుంచి అంతగా సహకారం అందలేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణ మొదటి ప్రాధాన్యతగా గుర్తించిన ప్రభుత్వం, పోలీసులకు వాహనాలు, మౌళిక సదుపాయాలు, ఆధునిక సాంకేతికతను అందిస్తూ బలోపేతం చేసిందని తెలిపారు. అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ప్రజలను రక్షించే పోలీసుల సేవలు ప్రశంసనీయమని అన్నారు.

స్నేహపూర్వక పోలిసింగ్‌తో మమేకమవుతాం

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సురక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం భూపాలపల్లి అంబేత్కర్ సెంటర్ వద్ద ఎస్పి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫుట్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లా పోలీసులు సాధించిన విజయాలను, పోలీసు సేవలను ప్రజలకు వివరించారు. భూపాలపల్లి జిల్లాగా ఏర్పడిన తర్వాత శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారమన్నారు. టేకుమట్ల, కాళేశ్వరం పలిమెల పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ యూనిట్స్, సఖి సెంటర్ , రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని అన్నారు. సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, ఫింగర్ ప్రింట్ ల్యాబ్, వీడియో ఎనహాన్స్ మెంట్ సీడీఆర్ అనలసిస్ వంటివి జిల్లాలోనే ఉండడంతో కేసుల చేధన కు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా లో 86 గ్రామాల్లో 1800 సీసీ కెమెరా లు ఏర్పాటు చేసినామని అన్నారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న కరడు గట్టిన నేర చరిత్ర కల్గిన (8) మంది నేరస్తులపై పీడీ ఆక్ట్ నమోదు తోపాటు జిల్లా ఏర్పడిన నాటి నుండి వివిద తీవ్ర నేరాలు చేసిన వారిక శిక్షలు విధించామన్నారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) వి శ్రీనివాసులు, అదనపు ఎస్పీ (ఏఆర్) శ్రీనివాస్, డిఎస్పీలు రాములు, రామ్మోహన్ రెడ్డి, కిషోర్ కుమార్, జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కల్లెపు శోభ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరిబాబు, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ప్రజలు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

11న టీయుడబ్ల్యూజే (ఐజేయు) మహాసభలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈ నెల 11న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరగబోయే టీయుడబ్ల్యూజే (ఐజేయు) ద్వితీయ మహాసభల గోడపత్రికలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్, సతీష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌ఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ అసోసియేషన్ బిల్డింగ్‌లో మహాసభలను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర నాయకులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పాల్గొంటారనిబ అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలపై చర్చించడం జరుగుతుందని, జర్నలిస్టులందరూ హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, భూపాలపల్లి ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి,కోశాధికారి చింతలకుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం చందు, జాయింట్ సెక్రెటరీ చిరంజీవి, మొగుళ్ళపల్లి మండల ఐ జె యు అధ్యక్షుడు రాళ్లబండి శ్రీనివాస్, సెక్రెటరీ రాజు, గణపురం మండలం ఐజెయు నాయకులు రమేష్, సీనియర్ జర్నలిస్టులు రాచర్ల ప్రభాకర్, సట్ల మురళి, శ్రీశైలం,సతీష్, సాంబయ్య, రజినీకాంత్, సాంబయ్య,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకల్లో జెడ్పిటిసి గొర్రె సాగర్..రూ.10వేల విరాళం అందజేత



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని పాశిగడ్డతండా గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బొడ్రాయి వేడుకల్లో జెడ్పిటిసి గొర్రె సాగర్ ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బొడ్రాయి నిర్వహణ కమిటీకి రూ.10,000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా రజిత-హరిభూషణ్, బీఆర్ఎస్ నాయకులు మెదరి, రాంచందర్, బండారి వైకుంఠం, కత్తి సతీష్ బొడ్రాయి నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడికే పంపించండి : ఉపాధ్యాయులు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని బావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదివారం బడి బాట కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, 1 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ఇంగ్లీషు లో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల, యూనిఫామ్, పౌష్టికాహారం, తదితర అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు ఎల్ మనోహర్ నాయక్,పి.రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వాసంతి, ప్రసూన,సునీత,రవికుమార్ ,అంగన్వాడీ టీచర్ సరితా పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలన మనందరి బాధ్యత



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్లాస్టిక్ వాడకంతో ఎక్కువ అనర్థాలు కలుగుతున్నాయని ప్లాస్టిక్ నిర్మూలన మనందరి బాధ్యతని ఎన్‌సిసి అధికారి గుండెల్లి రాజయ్య అన్నారు. పరిసరాల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నంద కందూరి ఆదేశాల మేరకు ఎన్సీసి ఆఫీసర్ రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఎన్సీసి విద్యార్థులతో గ్రామంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకంతో భూమి కలుషిత మవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో వాతావ రణం తీవ్రంగా కలుషితమవుతుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో భూమి సారవం తంను కోల్పోతుందన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జనపనార సంచులు, క్లాత్ సంచులు, కాగితపు సంచులు వాడడంతో పాటు ఎక్కువ మొత్తంలో చెట్లను నాటి పరిరక్షించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి, సర్పంచ్ నరహరి పద్మ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ కల్పనా సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ విష్ణు, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు సంపత్ కుమార్, వీరయ్య, రవీందర్ గ్రామస్తులు, ఎన్సీసి విద్యార్థులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్

నవతెలంగాణ- కాటారం

మన ఊరు- మనబడి పనులను పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ తర్వాత పాఠశాలల మౌలిక సదుపాయాల పేరుతో ప్రవేశపెట్టిన మన ఊరి మనబడి పనులను చూస్తే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉందని పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో నాణ్యత ప్రమాణాలు లేకుండా పనులు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని పాఠశాలలో ప్రిన్సిపాల్‌లు, పాఠశాలల చైర్మన్‌లు కాంట్రాక్టర్లుగా మారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పనుల్లో జరిగిన లోపాలను గుర్తించి అశ్రద్ధ వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ప్రచారం నిర్వహిస్తే అడ్డుకుంటాం

ఎబిఎస్ఎఫ్, ఎన్ఎస్ఎయుఐ



నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రు లను ప్రలోభాలకు గురిచేస్తూ గ్లోబల్ ప్రచారాన్ని నిర్వహింస్తున్నారని, అడ్డుకున తీరుతామని ఎబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బోడ రాజు, ఎన్ఎస్ఎయుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు మోసపూరిత మైన ప్రకటనలు చేస్తూ ముందుగా వారి పాఠ శాలలో అడ్మిషన్ తీసుకుంటే అడ్మిషన్ ఫీజులు తీసుకోమని ఫీజులో తగ్గింపు ఇస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభ పెడుతున్నారని అన్నారు. ఈ విషయమై విద్యాశాఖ ఉన్నత అధికారులకు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. నిబంధనలు బేఖాతర్ చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై అధికా రులు చర్యలు తీసుకోవాలని, లేదంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎబిఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ మారపెల్లి నవీన్, టౌన్ కన్వీనర్ రామగిరి రాజు, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు గొర్రె రాహుల్, జంగిలి గణేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం రాత్రి చైర్మన్ చల్ల తిరుపరెడ్డి సందర్శించి పరిశీలించారు. రైతులకు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం హమాలీ కార్మికులతో మాట్లాడి సాధ్యమైనంత వరకు ఎక్కువ లోడింగ్ చేయా లని కోరారు. పిఏసిఎస్ సీఈఓ రాజ బాపు, సిబ్బంది రైతులు ఉన్నారు.

34వసారి రక్తదానం చేసిన అమ్మ అశోక్

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన తెలంగాణ జాగతి యువత రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ 34వ సారి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. రేగొండ మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన కుమారస్వామి గుండెకు బైపాస్ సర్జరీ చేస్తుండడంతో, ఏ పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్లు తెలియపరచగా స్పందించిన అశోక్ వరంగల్ ఎంజీఎం సమీపంలోని మదర్ వాలంటరీ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశాడు. ఆపద సమయంలో రక్త దానం చేసి ఆదుకున్న అశోక్ పలువురు అభినందించారు.

ఉపాధ్యాయుల ఇంటింటి సర్వే



నవతెలంగాణ-వేలేరు

వేలేరు జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం పి నాగకుమారి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుదలకు ఆదివారం ఆవాస ప్రాంతాలతో ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను పాఠశాలలో నమోదు చేసారు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశం మేరకు ఈనెల 3వ తేది నుండి 17వ తేది వరకు బడిబాట నిర్వహించాలని చెప్పడంతో రెండ వ రోజు కార్యక్రమంలో భాగంగా 8మంది విద్యార్థులను వేలేరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నమోదు చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను విద్యానంద్, వీరయ్య , రాజన్న పోతుల ఉమాదేవి, స్వరూప, రాధిక, తబిత తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో తాడి చెట్టు పైనుండి జారిపడి గీతకార్మికుడికి గాయాలు



నవతెలంగాణ- తాడ్వాయి

మండల పరిధిలోని కాటాపూర్‌లో కల్లుగీత కార్మికుడు తేనెటీగల దాడితో తాడిచెట్టు మీద నుండి జారిపడ్డ సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితే కాటాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు సదానందం గౌడ్ కల్లుగీత వృత్తితో జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పటిలాగే శనివారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో తాటి చెట్టు ఎక్కగా తాటికల్లు తేమకు చెట్టు పైన చేరిన తేనెటీగలు సదానందం గౌడ్ తాడిచెట్టు పైకి చేరుకోగానే ఒకసారిగా దాడి చేశాయి. కంగారు పడ్డ సదానందం గౌడ్ తేనెటీగల భారీ నుండి తప్పించుకునే క్రమంలో చెట్టు పైనుంచి జారి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని పిహెచ్ సి కి తరలించి వైద్యం అందించారు. గీత కార్మికుడు సదానందం గౌడ్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

మాల కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తాం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతలెంగాణ-హనుమకొండ

మానుకులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.ఆదివారం హనుమకొండ న్యూ శాయంపేట భీమ్ మాల పరస్పర సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ స్థల సేకరణ సంఘ భవన నిర్మాణానికి కృషి చేసిన వెంకట ముల్లు గారి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి ఘన నివాళులు అర్పించారు. వెయ్యి మంది సభ్యులు సంఘంలో భాగస్వామ్యం కాగానే తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.భీమ్ మాల సంఘం సంఘటితంగా ఉండాలని సహకార సంఘాలను ప్రోత్సహించడంలో నేనెప్పుడూ ముందుంటానని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పొదుపు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని వారి అభివృద్ధికి దోహదపడుతున్నామని అన్నారు. ఆటో డ్రైవర్ల కోసం పొదుపు సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి తన వేతనం నుంచి నెలకు లక్ష రూపాయలను ఆరు నెలల పాటు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నగుర్ల వెంకటేశ్వర్లు మరియు మాల సంఘం నాయకులు పాల్గొన్నారు..

ఆగోపే హెూలిస్టిక్ న్యూరో క్లినిక్ ప్రారంభం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ ఎదురుగా రంజిత్ బార్ లైన్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన కైరోప్ ప్రాక్టీస్ మిషన్‌ను డాక్టర్ ప్రదీప్ ఆర్థోపెటిక్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా చికిత్స కైరోప్ ప్రాక్టీస్ అమెరికా ట్రీట్మెంట్ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అమెరికాలోని 12 వేల రూపాయలు, హైదరాబాదులో 7000 రూపాయలు, కానీ ఇప్పుడు వరంగల్‌లో వెయ్యి రూపాయలకు ట్రీట్మెంట్ చేయడం జరు గుతుందన్నారు. పేదవారు దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ న్యూరో ఆర్తో మెదడుకు సంబంధించిన సమస్యలకు ఎటువంటి ఆపరేషన్ లేకుండా 1000 మందిని బెడ్ పై ఉన్న వారిని నడిచేలాగా చేయగలగడం తమ ప్రత్యేకత అన్నారు. మోకాళ్ల నొప్పులపై 12 సంవత్సరాల నుండి చేసిన పరిశోధన ఫలించి మోకాళ్ల నొప్పులకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. ఎలాంటి ఆప రేషన్ లేకుండా, పేదవారికి సహాయం చేయడానికి ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రగాలాత్ కుమార్, డాక్టర్ పూర్ణ, డాక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్ రొటివేటర్‌లో పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - చెన్నారావుపేట

రోజువారీగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనికి వెళ్తున్న ఓ వ్యక్తి చెలుక రొటివేటర్ దున్నే క్రమంలో ప్రమాదవశాత్తు అందులో పడి రెండు కాళ్ళు కోల్పోయిన ఘటన చెన్నారావుపేట మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..చెన్నారావుపేట మండలం జోజిపేట నారాయణతండా గ్రామానికి చెందిన బానోతు విష్ణు(19) ఎల్లాయిగూడెం గ్రామ పరిధి మాధవనగర్ కాలనీకి చెందిన రూపిక వెంకన్న దగ్గర రోజువారీగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనికి వెళ్తున్నాడు. శనివారం సాయంత్రం ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి చెందిన చెలుక రొటివేటర్ దున్నే క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా రొటివేటర్ లో పడిపోవడంతో రెండు కాళ్ళు కోల్పోయి తీవ్ర గాయలపాలయ్యాడు. గమనించిన స్థానికులు అతన్ని బయటకు లాగి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు బాధితుడిని వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. కాగా రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి చెందిన విష్ణు ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోవడంతో చికిత్స చేయించడం ఆ నిరుపేద కుటుంబ సభ్యులు దాతల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం, దాతలు ముందుకు వచ్చి బాధితుడికి ఆర్థిక సహాయం అందించి బాధితుడికి మెరుగైన వైద్యమందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేతకాని సంఘం తాడ్వాయి మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన నేతకాని మహర్ (ఎస్సి) కుల హక్కుల పరిరక్షణ సంఘం నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ జాతీయ అధ్యక్షులు గోమాస శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కుర్ రాజమల్లు వారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు జాడీ రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు దిగుగొండ కాంతారావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా జాడి సంజీవ, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు వెంకన్న, ఉపాధ్యక్షులుగా జనగాం సమ్మయ్య ప్రధాన కార్యదర్శిగా చల్లారి సత్యం, సంయుక్త కార్యదర్శి గాండెర్ల కన్నయ్య, సహాయ కార్యదర్శిగా చెన్నూరు సతీష్, ప్రచార కార్యదర్శిగా గాంధార లక్ష్మణ్, కోశాధికారిగా ఆకుదారి గంగ రాజు, అధికార ప్రతి బానిన రాంబాబు, యూత్ అధ్యక్షులుగా జాడి సాంబయ్య, భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులుగా దుర్గం నవీన్, మిగతా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన తెలంగాణ నేతకాని మెహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం తాడ్వాయి మండల అధ్యక్షులు జాడి సంజీవ మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన నేతకాని జాతి అబివృద్ధి, సమస్యల పరిష్కారానికి నేతకానీలంత ఐక్యతగా ఉండాలని అన్నారు. సంఘంలో ఉన్న నాయకులంతా పార్టీలకతీతంగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భీమ్ సైనిక దళ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, అధికార ప్రతినిధి దుర్గం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు, ఉపాధ్యక్షులు సల్లూర్ లక్ష్మణ్, జిల్లా కోశాధికారి గాండెర్ల కాంతారావు, జిల్లా నాయకులు పోశయ్య, బాబు, సుధాకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓడిస్సా రైలు ప్రమాద మృతులకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

నవతెలంగాణ-మహాదేవపూర్

ఒడిస్సా రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు బీఆర్ఎస్ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ ఘన నివాళులు అర్పించారు. శనివారం రాత్రి సూరారం గ్రామంలో కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ ప్రచార కార్యదర్శి తుంగ నిరంజన్ మరియు యువకులు మహేష్ ,రంజిత్, దేవేందర్, కుమార్, సన్నిబాబు, అజయ్, సిద్ధూ,అభిషేక్, రంజిత్‌కుమార్ పలువురు యువత పాల్గొన్నారు

మహాముత్తారం : ఒడిస్సాలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత బాధాకరమని మాలబేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్‌అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రైల్వే చరిత్రలోనే ఇంతటి ఘోర ప్రమాదం ఎప్పుడూ చూడలేదన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 237కు చేరగా.. 900 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారని తెలిసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5లక్షలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని విభాగాల బందాలు సహాయక చర్యల్లో నిమగ్నమై ఎక్కడ ఉత్తమ సౌకర్యాలు ఉంటే అక్కడ ఆరోగ్య చికిత్స అందించాలన్నారు. ప్రత్యేక కమిటీ వేసి ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాలని రైల్వే శాఖను, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

రైతుల సమస్యలు విస్మరించి....

దశాబ్ది ఉత్సవాల పేరుతో సంబరాలా?

వైస్ ఎంపీపీ అశోక్



నవతెలంగాణ-గణపురం

రైతుల సమస్యలు పక్కకు పెట్టి దశాబ్ది ఉత్సవాలు పేరుతో సంబరాలు చేసుకోవడం సరికాదని వైస్ ఎంపీపీ విడిది నేని అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవ పేరుమీద వేడుకలు నిర్వహించిన అధికార పార్టీ నాయకులు రైతుల సమస్యలను విస్మరించి కేసీఆర్ భజన చేయడం సిగ్గుచేటు అన్నారు. ఓట్ల కోసం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. రైతులకు రుణమాఫీ, వడగళ్ల వానకు పంట నష్టం, పోయిన రైతులకు పదివేల ఆర్థిక సహాయం సబ్సిడీ విత్తనాల, సబ్సిడీ ఎరువులు, పంట బీమా మీద ఎలాంటి హామీ ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలే రైతు వేదికపై సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రైతు సమస్యలను గుర్తించాలని, లేనియెడల రాబోవు ఎన్నికల్లో పరాభావం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కష్ణ,మండల నాయకులు గుర్రం సదానందం నేరెళ్ల రాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోడు ప్రదీప్, యువసేన నాయకులు పోశాల మహేష్ పెండ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కొత్తూరు మొట్లగూడెం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు అనారోగ్యంతో బాధడుతుండగా ఆదివారం మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ పార్టీ నాయకులు వారిని పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు మనోధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జిగట విశ్వనాథ్, బంగారి మోహన్ కష్ణ, జిగట నాగేశ్వరరావులు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, కొత్తూరు మొట్లగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు లొల్లి శంకర్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, సీనియర్ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మార్పుల వెంకట్ రెడ్డి, లోడె కష్ణ, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కెక్కం జగదీష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, కోమటిపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి గోడిశాల నాగరాజు, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, ముప్పారావు సందీప్, జానపట్ల విష్ణు పాల్గొన్నారు

పత్తిపల్లిలో పండగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు

ఎంపిటిసి నూనావత్ మహేష్‌నాయక్



నవతెలంగాణ - ములుగు

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పిలుపునివ్వగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఊరువాడ తేడా లేకుండా పండగ వాతావరణంలో దశాబ్ది ఉత్సావాలు పండగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు, పత్తిపల్లి ఎంపిటిసి మహేష్ నాయక్ అన్నారు. ఆదివారం పతిపల్లి గ్రామంలో ఎడ్లబండ్లు తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఒక్కో రంగంలో సాధించిన అభివద్ధిని మానవీయ కోణంలో సాగించిన పాలనాదర్శకతను విశ్లేషించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ సాధిస్తున్న ప్రగతి స్ఫూర్తిని దేశవ్యాప్తంగా విస్తరించడం జరుగుతుందని అన్నారు. సర్వజన హితాన్ని కాంక్షిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ సహా పేద వర్గాలకు సర్వజన సుఖం కోసం తమ పాలన కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భూక్య మురళి, రాజు, పవన్ లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల కేంద్రంలో శనివారం వడదెబ్బతో యువరైతు మృతి చెందిన పరకాల రాజు కుటుంబాన్ని ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మతుని తల్లిదండ్రులకు మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట జిల్లా సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, హంస రామకష్ణ, నూకుల కష్ణ యాదవ్, మౌనిక రెడ్డి, తిరుపతి రెడ్డి, మేకల సదయ్య, కూనమల్ల పథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరూరిని కలిసిన కడిపికొండ గ్రామస్తులు



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం కడిపికొండ గ్రామ పరిధిలోని 366 సర్వేనెంబర్ లోగల భూమిని గ్రామ దళితులకే ఇవ్వాలని కోరుతూ ఆదివారం గ్రామస్తులు వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు ఆరురి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కడిపికొండ పంచరాయి సర్వే నంబర్ 366 లోగల భూమి దళితులకే కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళితులు పాల్గొన్నారు.



ఘనంగా సురక్ష దినోత్సవం

శాంతి భద్రతలకు పోలీసుల అత్యంత ప్రాధాన్యం : ఏసీపీ

నవతెలంగాణ నడికూడ:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం నడికూడ మండల కేంద్రంలో పరకాల పోలీస్‌ల ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య, సీఐ పుల్యాల కిషన్, ఎస్సై తూముల ప్రశాంత్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది. పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సర్వసన్నద్ధమై ఉందని, మహిళల భద్రత విషయంలోనూ హెూం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తున్నదని అన్నారు.సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలత కర్ణాకర్, బీఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ దేశంలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ లో పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, మహిళలు, యువతులు, విద్యార్థినుల భద్రతకి 331షీ టీమ్స్, ట్రాఫిక్ పోలీస్ లకి కాలుష్య అలవెన్స్, హెూమ్ గార్డ్స్‌కి వేతనాల పెంపు, వేధింపులకి గురైన మహిళలు,పిల్లల సమస్యలని గుర్తించి వారికి భద్రత కల్పించడానికి భరోసా కేంద్రాలు, ఏడు సంవత్సరాలలో 28,277మంది పోలీస్ సిబ్బంది భర్తీ, అదనంగా 17,516పోలీస్ సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్స్ జారీ చేయడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్వి నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు, వార్డు సభ్యులు దుప్పటి మొగిలి, గ్రామ పోలీస్ అధికారి నరేందర్ కాకతీయ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

దామెర : దామెర పోలిస్ స్టేషన్ పరిధి ఊరుగొండ, తక్కలపాడు , పులకుర్తి గ్రామాల్లోని రైతు వేదికల్లో సురక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కాగితాల శంకర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పోలిస్ వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నూతన వాహనాలు డయల్ 100 తో ప్రజలకు చేరువయ్యారని అన్నారు. ఎస్సై ముత్యం రాజేందర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో వచ్చిన మార్పులు శాంతి భద్రతల ను కాపాడటంతో పాటు ప్రజలకు దగ్గరయ్యామని అన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుముఖం పట్టాయని అన్నారు. నేరం జరిగిన అనంతరం తక్కువ సమయంలోనే నిందితులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతున్నాయన్నారు. అనంతరం పోలీస్ శాఖ వారు ప్రగతికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకష్ణ, సర్పంచులు యాద రాజేశ్వరి ఈశ్వర్, బింగి రాజేందర్, గోవింద్ అశోక్, ఉప సర్పంచ్ విద్యాసాగర్, ఏఎస్ఐ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నారావుపేట: తెలంగాణ ఏర్పడిన నాటినుండి నేటి వరకు తెలంగాణ సాంకేతికతను చేరువ చేసుకొని ప్రజాసేవలో మరింత అందుబాటులో పోలీసులు ఉంటున్నారని ఎస్సై తోట మహేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధి లోని సర్పంచ్ కుండె మల్లయ్య, కోనాపురం గ్రామంలో వేల్ది సుజాత సారంగం ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీస్ పద్ధతిని ప్రవేశపెట్టిందని ఎస్సై అన్నారు . తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ తరపున అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు లైసెన్సులు తప్పకుండా కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేని డ్రైవర్లకు తమ వంతు కషి చేస్తామని తెలిపారు. సైబర్ నేరలపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జూన్ 12న నియోజకవర్గంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ కంది కష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి జున్ను తుల రామ్ రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, జమీదార్ జన్ను స్వామి, కత్తి సురేష్, అరవింద్ పాల్గొన్నారు.

పరకాల : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఉత్తమ సేవ అందిస్తున్నారని సీఐ పుల్యాల కిషన్ అన్నారు. ఆదివారం సురక్ష పోలీస్ ఉత్సవాల్లో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ కూడలి వరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు ,యువకులు ,అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసన కార్యక్రమంలో సిఐ కిషన్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు నిజాన్ని నిర్భయంగా చూపించే విధంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సిస్టంను ఏర్పాటు చేసి ప్రజలకు ఉత్తమ సేవ లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. పోలీస్ వాహనాలను కల్పించడమే కాకుండా షీ టీమ్స్, పోలీస్ సిబ్బందిచే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సెల్‌ఫోన్ పోతె పోగొట్టుకున్న క్షణాల్లో దొరకబట్టే విధంగా నూతన టెక్నాలజీని తీసుకొచ్చారని అన్నారు. ఈ నెల 12న వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ఆదేశం సారం ఏసిపి కార్యాలయంలో ఉదయం 6 గంటలకు టూకే రన్ నిర్వహిస్తామని, విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి ,ఎంపీపీ, జడ్పిటిసి ,స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు ప్రజాసేవయే పోలీసుల లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని ఆత్మకూర్ సిఐ బండారి కుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు గ్రామా పంచాయతీ లో ప్రజా అవగహనా సదస్సులో సిఐ బండారి కుమార్ మాట్లాడారు. ప్రజలకు,యువతకు మెరుగైన సౌకర్యాలు అందించడంతోపాటు ప్రజా సేవకు పోలీసులు అంకితమై పనిచేస్తున్నారని అన్నారు. నిస్వార్థమైన సేవలను నిరుపేద ప్రజలకు అందిస్తూ వారి మన్ననలు పోలీసులు పొందుతున్నారు. మరిన్ని సేవలు అందించేందుకు గ్రామాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు స్పెషల్ పార్టీ పోలీసులు నిఘానేత్రాలతో పరిశీలిస్తున్నారని అన్నారు. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు సుందరమైన పార్క్ తో పటు వారికీ సకల వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగల భగవాన్ రెడ్డి,ఎసై ప్రసాద్,సొసైటీ డైరెక్టర్ వీర్ల వెంకట రమణ,వర్డ్ మెంబర్లు బాయగాని రాజేందర్,పావని రవీందర్,డాక్టర్ పూరణ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే నీరుకులల్లో జరిగిన అవగాహనా సదస్సులో సిఐ మాట్లాడారు. ఎవరికీ ఏ అవసరం వచ్చిన నేరుగా పోలీస్ స్టేషన్ కు వస్తే సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. నీరుకుల్ల గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు సహకరిస్తే పూర్తి స్థాయిలో నేరాలను అరికట్టేందుకు పోలీసులు కృషి చేస్తారని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్తవారు కనిపిస్తే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ,సర్పంచ్ అర్షం బలరాం,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

రేపు ఎంపీ, జెడ్పీ చైర్మన్‌ల పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో రేపు ఎంపీ వెంకటేష్ నేత, జిల్లా పరిషత్ చైర్మన్‌లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షిని రాకేష్ పర్యటించనున్నారని కాళేశ్వరం దేవస్థానం చైర్మన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మండల యూత్ అధ్యక్షులు ఎండీ అలీంఖాన్, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి దబ్బెట రవీందర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. సూరారం, కాళేశ్వరం రైతు వేదికలు, కాళేశ్వరం గ్రామ పంచాయితీ అదనపు గదినీ ప్రారంభించనున్నారన్నారు. మహాదేవ పూర్ మండల పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, ఎంపీ వెంకటేష్ నేత, జిల్లా పరిషత్ చైర్మన్‌లు పుట్ట మధుకర్, జక్కు శ్రీ హర్షినీ రాకేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజలకు అందుబాటులో పోలీసు సేవలు : ఎస్సై

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ ఏర్పడిన నాటినుండి నేటి వరకు తెలంగాణ సాంకేతికతను చేరువ చేసుకొని ప్రజాసేవలో మరింత అందుబాటులో పోలీసులు ఉంటున్నారని ఎస్సై తోట మహేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సర్పంచ్ కుండె మ ల్లయ్య, కోనాపురం గ్రామంలో వేల్ది సుజాత సారంగం ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీస్ పద్ధతిని ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ తరపున అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు లైసెన్సు లు తప్పకుండా కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేని డ్రైవర్లకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. జూన్ 12న నియోజక వర్గంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, జమీదార్ జన్ను స్వామి, కత్తి సురేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఎల్లవేళల అండగా ఉంటా

మాజీ ఎంఎల్సీ కొండా మురళీ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజక వర్గంలోనీ ప్రజలకు,యువతకు ఎల్ల వేలల అండగా ఉంటామని అన్నారు.వరంగల్ ఓ హెూటల్లో యువత కోసం కాంగ్రెస్ అనే కార్యక్రమాన్ని తోట పవన్ అధ్యక్షతన నిర్వహించారు.కొండా మురళీధర్ రావు, కొండా సుస్మిత పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంఎల్సీ కొండా మురళి మాట్లాడుతూ కొండా సుష్మితకు ఇక్కడికి వచ్చిన తర్వాత చాలా మంది అన్నదమ్ములుఉన్నారనీ చూశానన్నారు.వరంగల్ తూర్పులో కొండ సురేఖను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం కొండ సుష్మిత మాట్లాడుతూ మీకు ఏమైనా ఇబ్బంది పెట్టినా నేను పోలీస్ స్టేషన్ ముందు వచ్చి ధర్నా చేస్తా అని అన్నారు. మీమ్ములను ఎవరైనా ఇబ్బంది పెట్టినా కొండా మురళి చూసుకుంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్, చిప్ప వెంకటేశ్వర్లు,మీసాల ప్రకాష్, బొట్ల ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మండలంలోని నల్లగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్డు పనికి 5 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ భీముడుతో కలిసి ఆదివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మదన్ లాల్ మాట్లాడుతూ గ్రామాన్ని రంగాలుగా అభివృద్ధి చేసేందుకే గుగులోతు రాజు గుగులోతు నరేష్ ఇంటి వరకు ఐదు లక్షలతో ఈ సీసీ రోడ్డు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. ఈ గ్రామానికి ఎంపీటీసీ అయి ఇన్నేళ్లు గడిచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడాఎంపీటీసీలకు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. కనీసం ఈ రాష్ట్రంలో ఎంపీటీసీ వ్యవస్థ అనేది ఉందా అని ఆ కేసిఆర్‌కు గుర్తు ఉందని అన్నారు గ్రామాలలో ప్రజలు ఓటు వేసి గెలిపించి అభివద్ధి చేయాలనే ఆకాంక్షతో ఎంపీటీసీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీముడు నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్ సోములు నాయక్ రాజు నాయక్ లలిత లను పాల్గొన్నారు

మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వావిలాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బైరి నరేష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ తెలిపారు. మండలంలోని వావిలాల గ్రామంలో ఆదివారం ఆయన కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపివారికి అండగా ఉంటారని తెలిపే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన మృతి గ్రామానికి తీరని లోటు అని తెలిపారు. ఆ కుటుంబానికి నా వంతు కృషి చేసి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని తెలిపారు. వారితో పాటు మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి సూర్యనారాయణ, తవిశెట్టి సోమయ్య మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గోగుల్ అశోక్ యాదవ్, బొల్లెపల్లి సతీష్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ తవిశెట్టి రాకేష్ తదితరులు ఉన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ - వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొత్తగూడ

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తగూడ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన సిద్ధబోయిన వీర స్వామి(37) కొత్తగూడ మీదుగా ఇల్లందు వైపు వెళ్తుండగా గంగారం మండలం తిరుమల గండి గ్రామానికి చెందిన తోలెం రమేష్‌లు ఇద్దరు ఎదురెదురుగా ఢీకొనడంతో దుర్గారం గ్రామానికి చెంది వీరస్వామి అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన రమేష్‌ను 108 అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన వీరస్వామి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఎస్సై నాగేష్ తెలిపారు.

గ్రూప్-1 హాల్ టికెట్‌ను కాల్చివేసి యువకుడి నిరసన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందని తక్షణమే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేయాలని కేసముద్రం మండలానికి చెందిన పానుగంటి విష్ణువర్ధన్ అనే దళిత యువకుడు గ్రూప్ వన్ పరీక్ష హాల్ టికెట్ ను ఆదివారం నాడు స్థానిక అంబేద్కర్ సెంటర్లో దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంచలనం రేపిన టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో నామమాత్రపు అరెస్టులతో కాలం గడుపుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ కేసును సిట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ పూర్తికాకుండానే మళ్లీ పరీక్షలు నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో ఇంకా ఎంతకాలం పబ్బం గడుపుతారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో నిర్వహించే పరీక్షలు అన్నీ కూడా ముందస్తుగానే దళారులచే బేరం కుదుర్చుకుని అంగట్లో సరుకులుగా అమ్ముకుంటున్నారని పోటీ పరీక్షల నిర్వహణలో నిఘా యంత్రాంగం పూర్తిస్థాయిలో విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై మాలాంటి నిరుద్యోగులకు నమ్మకం లేదని తక్షణమే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేయాలని అదేవిధంగా గ్రూప్ 1 స్థాయి ఉద్యోగ పరీక్షలనిర్వహణను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం అనే మాటకు న్యాయం చేస్తూ తక్షణమే దశాబ్ది ఉత్సవాలలో నిరుద్యోగ భృతిని ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువ

బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ వివేక్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రైతులను కోటేశ్వరులను చేస్తానని చెప్పినా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు తన పాలనలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల ఆత్మహత్యలు ఎక్కువ నమోదు అవుతున్న రాష్ట్రంగా తెలంగాణ ప్రసిద్ధిగాంచిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పర్యటనలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నివాసంలో జరిగిన సమావేశంలో వివేక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ కొంతమందికే చేసిందని, కేంద్రం నుండి దక్కవలసిన ఇన్ పుట్, ఇతర సబ్సిడీ లను రైతులకు అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు రూ.10వేలు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడం దారుణం అన్నారు. అదేవిధంగా ప్రకతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోయిన కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కేంద్ర అమలు చేస్తున్న పసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. రైతుబంధు పథకం వల్ల ధనవంతులైన భూస్వాములు మాత్రమే బాగుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రావు పద్మ సీనియర్ నాయకులు మురళీధర్ రావు, డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ వెంకటరమణ, తిరుపతి రెడ్డి, రత్నం సతీష్, బాకు హరి శంకర్, శ్రీనివాస్ గుప్తా, తాబేటి వెంకట్ గౌడ్, కందిమల్ల మహేష్ పాల్గొన్నారు.



తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శం : మంత్రి సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన "సురక్ష దినోత్సవ వేడుకలలో" భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో ఉదయం పెట్రోలింగ్ కార్లు, బ్లూ కోర్స్ వాహనాలు, అగ్నిమాపక వాహనాలతో భారీ ర్యాలీని మంత్రి సత్యవతి రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్, ఐటి కోర్ అండ్ సైబర్ సెల్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పారదర్శక పాలనలో పోలీసులు ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పర్చుకొని వారి సమస్యలు పరిష్కరించడంలో విజయం సాధిస్తున్నారు అన్నారగడిచిన 9 ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసుతో పాటు పోలీసు శాఖలలో అనేక సంస్కరణలు చేపట్టింది అన్నారు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పిస్తుంది అన్నారు. మహిళలకు షీటీమ్స్‌తో భద్రత కల్పిస్తున్నారు అన్నారుసీఎం కేసీఆర్ పోలీసు శాఖకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నారని, పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని త్వరగా కేసులు ఛేదిస్తు నాడు అన్నారు పోలీస్ శాఖకు 2013-14లో 6వేల మంది సిబ్బంది ఉండగా, ప్రస్తుతం 9,600 సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.ప్రతి పోలీస్‌స్టేషన్‌లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. హెూంగార్డులకు గౌరవ వేతనం 30 శాతం పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు. నేడు సురక్షా వేడుకల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కషిని, స్నేహపూర్వక విధానాలను ప్రజలకు వివరించేందుకు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తోపాటు జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు.



మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రానికి చెందిన జంగ వీరయ్య, మండల పరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామనికి చెందిన రామ్.ఎల్లమ్మ ఇటీవల అనరోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను బారాస రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్ ఆదివారం పరామర్శించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఇరువురి కుటుంబ సభ్యులకు పది వెయ్యి ల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్జుల సంపత్ రెడ్డి, బారాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన వికలాంగులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వికలాంగుల న్యాయమైన హక్కుల పరిష్కారం కోసం వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహాధర్నాకు ఆదివారం లింగాలఘనపూర్ మండలం నుండి వికలాంగులు బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈధర్నాకు మంద కృష్ణ మాదిగ తిప్పారపు బాలయ్య, లింగాలఘనపూర్ మండల కన్వీనర్ గడ్డం సోమరాజు, గ్రామ గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య, గట్టగల్ల యాదగిరి, నరేందర్ రెడ్డి, ఎదునూరి నరేష్, కష్ణ, మబ్బు అయిలయ్య, లక్ష్మి, పద్మ లక్ష్మణ్, రెడ్డి ఉన్నారు.

లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగా రెడ్డి డిమాండ్

నవతెలంగాణ-జనగామ



ముఖ్యమంత్రి కెసిఆర్ 2018లో ప్రకటించిన లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగా రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారంతెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగా రెడ్డి మాట్లాడుతూ వానాకాలం సాగు మరో నెల రోజులలో ప్రారంభం అవుతుందని అన్నారు. కానీ పంట రుణాలు బ్యాంకులు రైతులకు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీకి ప్రైవేట్ వారిపై ఆధారపడుతున్నారని అన్నారు. బ్యాంకులు కొత్త టెక్నిక్‌ను పాటించి రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చూపుతున్నాయని అన్నారు. పాత రుణాలను తిరిగి కొత్త రుణాలుగా మార్చి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ప్రకటించిన రుణమాఫీ పథకం అమలు కాకపోవడం వలన రైతులు బాకీలు పడిపోయారని అన్నారు. 2018లో చేసిన రుణమాఫీ ప్రకటన చేసినప్పుడు రూ.21,557 కోట్లు ఉండగా, 2023 ఫిబ్రవరి 14 నాటికి ప్రభుత్వం చెల్లించినది రూ.1,206 కోట్లు మాత్రమేనని అన్నారు. 2020-24 బడ్జెట్‌లలో రూ.6,385 కోట్లు కేటాయింపు చూపారని అన్నారు. ఇంకా రూ.13,966 కోట్లు ప్రభుత్వం చెల్లించాలని గుర్తు చేశారు. 4వ విడత పూర్తిగా మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అప్పుడే రైతులు రుణ భారం తగ్గుతుందని అన్నారు. రైతులు దాదాపు 20 వేల కోట్లు ప్రైవేట్ రుణాలు తెచ్చుకొని వ్యవసాయం చేయడంతో పంటలు దెబ్బతిని రుణ గ్రస్తులై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏటా రాష్ట్రంలో 648 మంది రైతులు సగటున ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు ఎన్‌సిఆర్‌బి జాతీయ నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. మిగిలిన వారికి ఒకే విడతలో రుణమాఫీ అమలు చేయాలని కోరారు. దీనివల్ల రైతులకు కొత్తగా రుణాలు లభించే అవకాశం ఉంటుందని అన్నారు. అటూ రైతులు చెల్లించకా, ఇటూ ప్రభుత్వం చెల్లించకపోవడంతో బాకీ ఉన్న రైతులకు రుణం ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే రైతులకు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని, అర్హత గల వారికి రుణాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం చెప్పకూడదని, బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలిచ్చి పంట రుణాలు ఇవ్వడానికి వీలుగా ఏఈఓల ద్వారా ఏర్పాటుచేసి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పొన్నాల రాజవ్వ బచ్చు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ రెడ్డికి ఛాన్స్ దక్కేనా..?

నవతెలంగాణ-తొర్రూరు



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఝాన్సీ రెడ్డి పేరు బలంగా వినిపిస్తుంది. నియోజక వర్గంలో రెడ్డి సామాజిక వర్గం అధికంగా ఉండడంతో ఆ వర్గానికి చెందిన బలమైన అభ్యర్థిని పోటీలో దించే దుకు కాంగ్రెస్ అధిష్టానం ఆలోచిస్తుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గం లో బలమైన కాంగ్రెస్ అభ్యర్థిని బరిలో దించాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తొరూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల రాజేందర్ రెడ్డి, ఝాన్సీ రెడ్డి దంపతులు అమెరికాలో స్థిరపడ్డారు. 25 సంవత్సరాల క్రితమే తొరూరు కేంద్రంగా 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, నెల్లికుదురు మండలంలో పలు పాఠశాలలు నిర్మించారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గంలో ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈ ప్రాంత ప్రజలతో, నాయకులతో మంచి పరిచయాలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఝాన్సీ రెడ్డి దంపతులపై ఇక్కడి ప్రజల్లో ఎంతో అభిమానం ఉంది. ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి వస్తుండడంతో నియోజకవర్గంలో ఎర్రబెల్లికి గట్టి పోటీ ఇస్తుందనే చర్చ నియోజకవర్గంలో జరుగుతుంది. కాంగ్రెస్ అధిష్టానం ఈనెల 14న లేదా 15వ తేదీన పాలకుర్తి నియోజకవర్గం లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఝాన్సీ రెడ్డి పేరును ప్రకటించనున్నట్లు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే నిజమైతే పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే దానిపై గత కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి తెరపడనుంది.

కేసీఆర్ పాలనలో పోలీసు సేవలు సులభతరం

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజల సమస్య పరిష్కారం చేయడంలో గత ప్రభుత్వాలకంటే కేసీఆర్ పాలనలో పోలీసుల సేవలు సులభతరం అయ్యాయని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా ఆదివారం పోలీసు శాఖ ఏసీపీ దురిశెట్టి రఘుచందర్ ఆధ్వర్యంలో సీఐ రాఘవేందర్ అధ్యక్షతన సురక్ష దినోత్సవం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. శాంతి భద్రతలు కాపాడుతూ, ప్రజల్ని రక్షించడంలో పోలీసుల కర్తవ్యం ఎనలేనిదని వర్ణించారు. ఏ కార్యక్రమమైనా పోలీసులుంటేనే విజయవంతం అవుతుందని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధినిర్వహణలో పోలీసులు సేవా, మానవత్వం, విధేయత కనబర్చడం అభినందనీయం అన్నారు.ప్రతిపక్షాలు ఉద్యోగాలు ఇవ్వలేదని గగ్గోలు పెడుతున్నారని, నేటికీ పోలీసు శాఖలో 45వేల ఉద్యోగాలు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. అంతేగాక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 20వేల వాహనాలు అందించామని అన్నారు. రెవెన్యూ పోలీసు సమాజానికి సేవలు సమాజ నిర్మాణానికి దోహద పడాలని కోరారు. అనంతరం గ్రామ ప్రగతి నివేదిక కార్యక్రమం మండలంలోని పాంనూర్, నమిలిగొండ, థానేదార్‌పల్లి, విశ్వనాథ పూర్, చంద్రు తండా, శివుని పల్లిలో సర్పంచులు కోతి రేణుకా రాములు, డ్యాగల ఉప్పలస్వామి, చంద్రయ్య, అనుమాల మల్లేశం, రాజు అధ్యకతన జరిగాయి. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు శ్రీకాంత్, దామెర శారద, వెంకట రమణ, భవాని, జేసు మణి, నరేష్ జీపీలలో జరిగిన ప్రగతి నివేదిక చదివి వినిపించారు. 9యేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ దేశంలో ఎక్కడాలేని విధంగా సుపరిపాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీఓ క్రిష్ణవేణి, తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, చిల్పూ ర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచ్ సురేష్ కుమార్, ఎస్సై శ్రావణ్ కుమార్, ఎంపిటిసి గన్ను నర్సింహులు, దయాకర్, బెల్లపు వెంకటస్వామి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, రఘురాంలు, ప్రచార కార్యదర్శి మోటం ప్రభాకర్, కోల హరిక్రిష్ణ, రాజిరెడ్డి, నరేందర్, నర్సింహ, కరణ్, గుండె మల్లేష్, రాజు, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

నవతెలంగాణ-పాలకుర్తి

రేషన్ డీలర్లు సమ్మె బాట పట్టిన నేపథ్యంలో తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ2018 ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ 20 ఏళ్ల సీనియార్టీ ఉన్న రేషన్ డీలర్లకు వేతనం చెల్లిస్తామని సిద్దిపేటలో ప్రకటించారని, ఇప్పటివరకు ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రూ. 70 కమీషన్ ఇస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోత పెట్టి రూ. 50 మాత్రమే ఇచ్చేవారని తెలిపారు. 2022 లో కేంద్ర ప్రభుత్వం మరో రూ. 20 కమీషన్ పెంచిందని, మొత్తం రూ. 90 ఇవ్వాల్సి ఉండగా రూ. 70 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. డీలర్లకు ఇచ్చే కమీషన్ లో కోత పెట్టి రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు మిగిల్చుకుందని, వారి సేవలను గుర్తించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వంతో గతంలో పలుమార్లు ప్రభుత్వ ప్రతినిధులతో డీలర్ల సంఘం నేతలు చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. 5 నుండి ప్రారంభించే ఆన్ లైన్ సైట్ సమ్మె నేపథ్యంలో ఒకటో తేదీ నుంచే ప్రభుత్వం సైట్ ఓపెన్ చేసిందని, మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) నుంచి డీలర్లు స్టాక్ తీసుకెళ్లలేదని అన్నారు. రెక్కాడితే కాని డొక్కానిండని కష్టజీవులు ఉన్నారని, సమ్మె కారణంగా నిరుపేదలు తిండికి అలమటించే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.కరోనా సమయంలో రేషన్ డీలర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించారని, రాష్ట్ర వ్యాప్తంగా 25 మంది రేషన్ డీలర్లు చనిపోయినప్పటికీ కనీసం ఆ కుటుంబాలను ప్రభుత్వ పెద్దలు పరామర్శ చేయలేదని, మతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదని తెలిపారు. రేషన్ డీలర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని, వారి సమస్యల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సమ్మె ప్రభావంతో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడే అవకాశం ఉందని, రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం పనుల ప్రారంభం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని పాంనూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన పునర్ నిర్మాణం పనుల్ని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. సీడీఎఫ్ నిధులు రూ. 5లక్షల వ్యయంతో నిర్మించే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే పాదయాత్ర చేస్తూ దళిత కుటుంబాల స్థితిగతులపై ఆరాతీశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోతి రేణుకా రాములు, ఎంపిటిసి ఇనుగాల రజిత రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్ రెడ్డి, బొమ్మినేని సురేందర్ రెడ్డి, కలకోల శివకుమార్, నరేందర్, నరేష్, యాదగిరి, రాజు, శ్రీను, రమేష్, ఎస్కే సలీం పాల్గొన్నారు.

నీటి బకెట్లో పడి పసి బాలుడు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

బకెట్లో నీరు నిలువ ఉండడంతో చిన్నారి పసి బాలుడు బకెట్లో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం పాలకుర్తిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి అంగడి బజార్లోని బేడ, బుడిగ జంగాల కాలనీకి చెందిన కడకంచి రాములమ్మ మల్లేష్ దంపతుల 16 నెలల పసి బాలుడు దానియల్ తప్పటడుగులు వేసుకుంటూ నిలువ ఉన్న బకెట్లో పడి మృతి చెందారని తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు పసి బాలుడి తల్లిదండ్రులను ఓదార్చారు చిన్నారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ నియోజక వర్గ నాయకులు పుట్ట రజనీ కాంత్ పిలుపునిచ్చారు. నేడు సమాజంలో సామాజిక మాధ్యమాల పాత్ర ఎక్కువగా వుందని స్వేచ్ఛగా వారి భావాలను పంచుకుంటు న్నారని. ఈ ప్రభుత్వ దారుణాలను ప్రజలందరికీ తెలిసేలా యువత పని చేయాలని సూచించారు. గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, సీనియర్ నాయకులు గట్టు ప్రసాద్ బాబు, రాష్ట్ర నాయకులు బైరపాక ప్రభాకర్, మండల అధ్యక్ష కార్యదర్శులు ధర్మారెడ్డి, ఎల్లయ్య గౌడ్, మేకల రమేష్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కి సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నా సర్పంచ్‌ని ఆదివారం నెల్లుట్ల సర్పంచ్ స్వరూప భూపాల్ రెడ్డిని పంచాయితీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు జిల్లా అధికారులు సన్మానించారు.

తెలంగాణలో పోలీసుల పనితీరు గణనీయం

సురక్షా దినోత్సవంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పోలీసుల పనితీరు గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది దినోత్సవాలలో ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రాజపల్లె గ్రామంలో సురక్షా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను సమూలంగా మార్పులు తీసుకొచ్చారన్నారు. శాంతి భద్రత పరిరక్షణకు పోలీసులు అనునిత్యం విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు.ఫ్రెండ్లీ పోలీసింగ్, మహిళలకు భద్రత, డయల్ 100, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం, బలహీన వర్గాలకు భరోసా, వైట్ కాలర్ నేరగాళ్లపై ప్రత్యేక దృష్టి, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, సీసీ కెమెరాల నిఘా, రైతులకు భరోసా, సామాజిక బాధ్యత, యువతకు ఉచిత శిక్షణ, జాబ్ మేళా, మాట ఘర్షణలకు లేని సమాజం, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి వంటి కార్యక్రమాలతో పోలీసులు ప్రజా సంబంధాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. సామాన్యుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారని, ఒక నాటికి ఇప్పటికీ ప్రజలకు పోలీసుల పట్ల విశ్వాసం, గౌరవం పెరగడానికి వారు అందిస్తున్న సేవలే నిదర్శనమన్నారు. ఇంకా ప్రజలకు భద్రత, బరోసా కల్పించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సీ.శ్రీనివాసులు, ఏసీపీ సంపత్‌రావు, సీఐ పులి రమేష్, ఎస్ఐ రవీందర్, ఎంపీపీ మోతె కలమ్మ సర్పంచ్ నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులతోనే ధీమా : ఎస్ఐ నవీన్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట

పోలీసుల తోనే ధీమా ఉంటుందని ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పోలీస్ సురక్ష దివస్ పురస్కరించుకొని పోలీసుల పనితీరును ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసుల విధుల కరపత్రాలు ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు గోడు మరిచి దశాబ్ది ఉత్సవాలా..?

నెల్లికుదురు పిఎసిఎస్ డైరెక్టర్ గుగులోత్ బాలాజీ

నవతెలంగాణ-నెల్లికుదురు

రైతుల పండించిన ధాన్యం అమ్ముడుపోక రైతులు గోస పడుతుంటే ఈ ప్రభుత్వం రైతు సంబరాల చేయడం ఈ ప్రభుత్వాన్ని ఇది న్యాయమా అని నెల్లికుదురు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ ప్రభుత్వంపై మండిపడ్డారు. నెల్లికుదురు మండలంలోని నైనాల పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించాలని నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టం చేస్తూ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పండించిన ధాన్యాన్ని గత నెల రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి ధాన్యాన్ని అమ్ముకొని తెచ్చిన అప్పులు కట్టి మిగిలా డబ్బులతో భార్యా పిల్లలను పోషించుకుందామని చూస్తున్న రైతు గత నెల రోజుల నుండి కాంటాలు నిర్వహించక కాంటాక్ట్ మిల్లర్లకు ఎగుమతి చేయక ఒకవేళ పిల్లలకు ఎగుమతి చేస్తే మిల్లర్లు కటింగ్ కోతతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు ఇలా రైతులను ఇబ్బందులు పాలు చేస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తుందని ఆయన ప్రశ్నించారు నెల క్రితం ఈ కొనుగోలు కేంద్రాల్లో కాంటాల్ నిర్వహించి ఎగుమతి చేయించాలని మొత్తుకున్న ప్పటికీ ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. అకాల వర్షాలు పడి దానిని తడుస్తూ ఆగమైపోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారని అన్నారు. ధాన్యాన్ని తలించకపోతే రైతులకు మిగిలేది చావే తప్ప ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల నుండి వరి ధాన్యం కొనుగోలు చేసి బస్తాలు ఎగుమతి కాకపోవడం ఆలస్యం అవడంతో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వారి గోసను మరిచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్స వాలు అంటూ బూటకపు నాటకాలు వేస్తుంది, ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయక్ వెంకన్న మగథీయ శ్రీనివాస్ సుందర్ దేవేందర్ అశోక్ సతీష్ మంగమ్మ ప్రమోద్ రమేష్ సురేష్ రాజన్న రైతులు పాల్గొన్నారు.

వడదెబ్బకు బాలుడు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

సూర్యుడి ప్రతాపానికి ఇటీవలే ఎండలు భగభగ మండడంతో పాటు వడగాల్పులకు మండల కేంద్రానికి చెందిన గాదేపాక సన్నీ 8 వడదెబ్బ బారిన పడ్డాడు. శనివారం వడదెబ్బకు గురైన సన్నీ వాంతులు విరోచనాలు చేసుకోవడంతో మెరుగైన వైద్యం కోసం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. వడదెబ్బ బారిన పడి బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు కన్నీరు విలపించారు.

బాలలకు చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ 14, 3వ డివిజన్‌లో సుందరయ్య నగర్, పైడిపల్లి ఆరెపల్లి కొత్తపేటలోని అంగన్వాడి సెంటర్‌లలో కిశోర బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మూడవ డివిజన్ కార్పొరేటర్ జన్ను శిబారాణి అనిల్, ఐసిడిఎస్ పైడిపల్లి సెక్టర్ సూపర్వైజర్ రమాదేవిలు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా కిషోర్ బాలబాలికలకు అందిస్తున్న చిరుధాన్యాలు హెల్త్ అండ్ న్యూట్రిషన్, వ్యక్తిగత భద్రత ఆహార అలవాట్లు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బేబీ నిర్మల, కనక లక్ష్మి, సునీత, భాగ్యమ్మ, వసంత, శ్రీకళ, శోభ, రమ, సుజాత, ధనమ్మ, రత్న వేణి పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఈనెల 6, 7, 8 తేదీలలో జరుగుతున్న సాఫ్ట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పూజారి అశోక్ బాబు ఆదివారం తెలిపారు. గత నెల 26న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి మినీ జూనియర్ అండర్ - 13 సాఫ్ట్ బాల్ పోటీలలో సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రచ్చ నరసింహ, లింగం ఆద్యశ్రీ, పూజారి ప్రశస్తిలు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అశోక్ బాబు తెలిపారు.

ఇంటి స్థలాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పూమ్య తండా గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 952 లో గల ఒక ఎకరం భూమి నందు 75 గజాల చొప్పున 23 మందికి ఇండ్ల ప్లాట్లు ఇచ్చేందుకు పూమ్యా తండ గ్రామస్తుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహశీల్దారు ఈ.రాము ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దరఖాస్తు దారులు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, ఇప్పటి వరకు ఇళ్ల స్థలం లేని వారు ఆధార్ కార్డు జిరాక్స్ లతో సోమ,మంగళ వారాలలో దరఖాస్తు లు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని, వచ్చిన దరఖాస్తులను గ్రామ సభ నిర్వహించి నివేదిక ను ఉన్నత అధికారులకు పంపిస్తామని తహశీల్దారు రాము తెలిపారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చైతన్య పరచాలి

నవతెలంగాణ-లింగాలగణపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలను చైతన్య పరచాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుంబాల భాస్కర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో కడియం యువసేన అధ్యక్షుడు కె.నర్సింహ ఆధ్వర్యంలో సోషల్ మీడియా ఇంచార్జుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సహకరంతో మండల అభివద్ధి కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు చేశారని అన్నారు. అశ్వరావు పెల్లి కుడికాలువ ద్వారా లింగాల ఘనపూర్ మండలానికి సాగునీరు అందించేలా శ్రీహరి అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈకార్యక్రమంలో సర్పంచులు చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి, చిన్నయాదమ్మ ,స్రవంతి, ఎంపీటీసీ లు కష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు మదార్ ,విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సురక్ష దినోత్సవం

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం పోలీసుల సురక్ష దినోత్సవం నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని రైతు వేదికలో, మండలంలోని నందిగామ రేలకుంట జంట గ్రామాలలో, నారక్కపేట గ్రామంలోని రైతు వేదికలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుగ్గొండి సీఐ సూర్యప్రసాద్ పాల్గొని పోలీసులకి ప్రజలకు స్నేహపూర్వక సంబంధాలతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో అనేక మార్పులు తీసుకొచ్చి పోలీస్ శాఖలో వాహనాలు ఏర్పాటు చేయడం, ఆధునికరణ యంత్రాలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, 100 డయల్ కాల్స్ సెంటర్ ఏర్పాటు చేయడం, షి టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు ఎంతగానో సహకరించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖకు ఎన్నో విధాల ఎంతో నైపుణ్యంగా చాకచక్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నగేష్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారం, ఎంపీటీసీ జన్ను జయరావు, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఉదయశ్రీ ఉన్నత పాఠశాలలో 2006-07వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను, విద్యార్థులను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మయ్య మల్లారెడ్డి సాంబమూర్తి అజయ్ కోటి శ్రీనివాస్ పాల్గొనగా ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఎంతో ఘనంగా సత్కరించి జ్ఞాపకలను అందించారు. పూర్వ విద్యార్థులు చదువుకునే సమయంలో చేసిన వాటిని నెమరు వేసుకొని ఆనందోత్సవాల మధ్య వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాంబమూర్తి రంజిత్ అజయ్ నిరోష సరయు మమతమానస గంగరాజు రాజు మునీశ్వర్ విజయ్ భరత్ పాల్గొన్నారు.

మతోన్మాద అవినీతి రాజకీయాలను తుద ముట్టించాలి : కేరళ ప్రొటెం స్పీకర్ కేకే రేమా

నవతెలంగాణ-నర్సంపేట

దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదా అవినీతి రాజకీయాలను తుద మొట్టిస్తేనే ప్రజలు విముక్తి కాలేరని కేరళ ప్రొటెం స్పీకర్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జాతీయ ఉపాధ్యక్షురాలు కేకే రేమా అన్నారు. ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసీపీఐ (యు) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్లీనరీ సమావేశాల సందర్భంగా నర్సంపేటలో పాకాల రోడ్డు నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రాంరాజ్ టాకీస్ గ్రౌండ్ లో వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కేకే రేమా ముఖ్య అతిథిగా ప్రసంగించారు. భారత దేశం దోపిడీ నుంచి విముక్తి కావాలని ప్రజలు సమాన హక్కులు కలిగి ఉండాలన్నారు. కుల మత ప్రాంత విభేదాలు లేకుండా ప్రజాస్వామ్యతంగా జీవించే హక్కు అందరికీ అమలు కావాలన్నారు. విద్య, వైద్యం, కూడు, గూడు, ఉపాధి అందరికీ కల్పించాలని కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నారు.దీనికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం హక్కులను కాలరాసి ఐఖ్యతను చిన్నాభిన్నం చేసి దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులు కట్టబెడుతుందని విమర్శించారు. స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ఓట్లు, సీట్లు అధికార కోసమే పెట్టుబడిదారీ అనుకూల పార్టీలు ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ క్రమంలో బీజేపీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి మతోన్మాదాన్ని ప్రేరేపించి రాజకీయ లబ్ధికోసం పాకులాడుతుందని దుయ్యబట్టారు. దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా మార్చేసి కట్టు బానిసలుగా చేసేందుకే నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన మోడీ ప్రభుత్వం కొత్త నాటకాలకు తెరలేపిందని అన్నారు. ప్రజా ఉద్యమాలు ద్వారానే ప్రజా వ్యతిరేక పాలకులకు గుణపాఠం వస్తుందని ఇది చరిత్ర చెప్పిన సత్యం అన్నారు. ఆ దిశలో ఎంసీపీఐ (యు) కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదాయ పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఏకమైయితేనే కమ్యూనిస్టులపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని ఎంసీపీఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. దేశంలో ఉత్పత్తి శక్తులైన బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు రోజంటికీ ఆర్థికంగా వెనుకబడిపోతున్న దేశ, రాష్ట్ర బడ్జెట్లు మాత్రం పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో తమ వాటా కనుగుణంగా బడ్జెట్ సంపద ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం పోరాడుతున్న సామాజిక పోరాటాలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కనీసం బీసీ జనగణన చేపట్టకుండా వివక్షత ప్రదర్శిస్తుందన్నారు. పెరిగిపోతున్న ప్రజా సమస్యలపై మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమించి దేశానికి అండగా నిలవాలన్నారు. ఈ బహిరంగ సభలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం, వల్లపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, కేంద్ర కమిటీ సభ్యులు సెలీనా ,కుంభం సుకన్య,వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న, వసుకుల మట్టయ్య, గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, తుకారాం నాయక్,ఎస్ కే నజీర్, కన్నం వెంకన్న, రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్,నాగేల్లి కొమురయ్య కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ వస్కుల సైదమ్మ, రాజిరెడ్డి రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, జనగామ, మహబూబాబాద్

సోమవారం 5 జూన్ 2023

4

పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంది

గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-జనగామ

దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంది అనిగ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ చైర్మన్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు జనగామ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయము ప్రాంగణంలో పోలీసు సురక్ష దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు శాఖకు అత్యధిక జీతాలు ఇస్తూ కేసుల పరిష్కారం కోసం వాహనాలు వారికి కావలసిన సౌకర్యాలను దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తుందిఅనంతరం ఎంఎంఆర్ గార్డెన్ లో లిడిసిపి సీతారాం అధ్యక్షతనలి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాకముందు పోలీసు శాఖ అనేక ఇబ్బందులు ఎదుర్కొనేదని ఇప్పుడు రాష్ట్రం వచ్చిన తర్వాత వారికి కావాల్సిన వసతులు అధికంగా కల్పించే రాష్ట్రాలలో మన రాష్ట్రం మొదటి వరుసలో ఉంటుందని వారికి వాహనాలు కార్యాలయ ఉపయోగాలు తదితర సౌకర్యాలు కల్పిస్తూదన్నారుతద్వారా త్వరితగతిన కేసులు పరిష్కరించడానికి వారు ముందుంటారని దేశంలో అన్ని రాష్ట్రాల్లో పోలిస్తే మన రాష్ట్రంలో క్రైమ్ శాతం చాలా తక్కువగా ఉంటుందని ఆ కీర్తి కేవలం పోలీసు శాఖ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుందన్నారు, న్యూయార్క్ సిటీలో ఉన్న పోలీసింగ్ వ్యవస్థ మాదిరిగా మన పోలీస్ వ్యవస్థ ఉందని కేసుల పరిష్కారం 24 గంటల్లో చేదించడం జరుగుతుందని అన్నారు ,ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి పటిష్ట కార్యచరణ ద్వారా కేసుల పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు తెలంగాణలో అన్ని శాఖలో కంటే పోలీసు శాఖకు అధిక ప్రాధాన్యత ఇస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని అన్నారు, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు తెలంగాణ సురక్ష దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని పోలీసు వ్యవస్థ ప్రజలకు శాంతి భద్రత కల్పించడం కోసం కృషి చేస్తుందని నకిలీ విత్తనాలు అరికట్టడంలో చెడు అలవాట్లకు యువతను దూరంగా ఉంచేందుకు నిత్యం భద్రతా చర్యలు తీసుకుంటుందని అన్నారు అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ చాలా పటిష్టంగా ఉందని ఆయన అన్నారు. డిసిపి సీతారాం మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు వ్యవస్థ పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రజలకు దగ్గరగా సంబంధాలు కొనసాగించడం జరుగుతుందని అన్నారు. యువత చెడు అలవాట్లకు పోకుండా ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇవ్వడం ప్రచారం నిర్వహించడం క్రైమ్ రేట్ ను నియంత్రించడం జరుగుతుందని పోలీసు జిల్లాలో శాఖ తీసుకుంటున్న చర్యలపై ఆయన వివరించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, రఘు చందర్, శ్రీనివాసరావు, ఆర్డీవో కృష్ణవేణి, ఆర్టీవో శ్రీనివాసరావు, జడ్పిటిసిలు ఎంపీపీలు జిల్లా అధికారులు పోలీసు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తులనే కాదు, వ్యవస్థను రక్షించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

వ్యక్తులనే కాదు వ్యవస్థను రక్షించడంలో క్రీడాకారులు ముందుండాలని సీనియర్ జర్నలిస్టు సామాజిక కార్యకర్త దేగల జనార్ధన్ సూచించారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా మండలంలోని వావిలాలలో జరుగుచున్న మార్షల్ ఆర్ట్ కుంగ్ ఫు కరాటే ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌తో పాటు ఆయన పాల్గొన్నారు. క్రీడాకారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను తిలకించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు ఏకాగ్రత, మెమరీ పవర్, సాహసం పెరుగుతుందని వివరించారు. చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ పై ఆసక్తి పెంచుకుంటే మెంటల్ స్టెమీనా కూడా పెరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో ఆత్మ రక్షణ సాధన చేయడం అనివార్యమని చెప్పారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ తీసుకున్న విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ లో పలు విన్యాసాలను ప్రదర్శించారు. అనంతరం కలర్ బెల్ట్ లు (గ్రేడింగ్) సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై తాళ్ళ శ్రీకాంత్, సర్పంచ్ గంట పద్మ భాస్కర్, న్యూ స్టార్ కుంగ్ ఫూ,మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్స్ మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్, మాస్టర్ సలీం పాషా, శీల లింగయ్య, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నారాయణ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-గార్ల

సిపిఐ సీనియర్ నాయకులు ఎల్లంకి లక్ష్మీనారాయణ సిపిఐ పార్టీకి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం ద్వారా చేసిన సేవలు మరువలేని వని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సిపిఐ నాయకులు ఎల్లంకి లక్ష్మి నారాయణ 2వ వర్ధంతి ని పురస్కరించుకుని చెక్ డ్యాం సమీపంలో ఉన్న చౌరస్తా వద్ద ఉన్న స్మారక స్థూపం వద్ద పూల మాలలు వేసి సిపిఐ అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్తూపం వద్ద జెండాను మండల కార్యదర్శి జంపాల వెంకన్న జెండా ఆవిష్కరించారు.అనంతరం జరిగిన వర్ధంతి సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్మినారాయణ మరణం పార్టీకి తీరని లోటని అని,పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి లక్ష్మి నారాయణ అని అన్నారు.ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్నటువంటి రాంపురం పాకాల యేటి పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చేపట్టిన నిరాహార దీక్ష, పాదయాత్రలో పాల్గొన్నారని గుర్తు చేశారు. రాంపురం గ్రామంలో ప్రజలకు, రైతులకు ఏ సమస్య వచ్చిన ముందు ఉండి పోరాడుతూ వారి కుటుంబాలకు అండగా నిలిచే వారని చెప్పారు.తుదిశ్వాస వరకు ఎర్ర జెండాను నమ్ముకున్న లక్ష్మి నారాయణ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. లక్ష్మినారాయణ ఆశయ సాధన కోసం భవిష్యత్తులో సిపిఐ అధ్వర్యంలో నిర్వహించే పోరాటం లో ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రాగం రమేష్,మాగం లోకేష్,సింగు రమేష్,దార్ల నాగేష్,భైరోజు శ్రీనివాస్, ఎల్లంకి సరిత, సాయి, లాలుప్రసాద్, అమతమ్మ, నాగరాజు,వెంకట్ నర్సమ్మ , రాజేష్, మహేష్, మురళి, అరవింద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని జల దీక్ష

నవతెలంగాణ-గార్ల

రాంపురం సమీపం లోని పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత గ్రామాల ప్రజల రహదారి కష్టాలు తీర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్ చార్జ్ బాదావత్ ప్రతాప్ డిమాండ్ చేశారు. స్థానిక చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బిఎస్ పి పార్టీ, బ్రిడ్జి సాధన కమిటీ ల అధ్వర్యంలో ఆదివారం చెక్ డ్యాం లో మునిగి జల దీక్ష ను చేపట్టారు.ఈ సందర్భంగా ప్రతాప మాట్లాడుతూ హై లెవల్ బ్రిడ్జి ని వెంటనే నిర్మాణం చేపడతామని చెప్పిన ప్రజా ప్రతినిధులు రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అయినా ఇప్పటి వరకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షా కాలంలో వరద నీటి ప్రవాహంతో ఈ బ్రిడ్జి పై నుండి 10 కి పైగా గిరిజన తండాలకు చెందిన ప్రజలు కూత వేటు దూరంలో ఉన్న మండల కేంద్రానికి రావడానికి 24 కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని వాపోయారు. వర్షాకాలంలో విద్యార్థులు, రైతులు, గర్భిణీ స్త్రీలు , ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని,విద్యార్థులు పాఠశాల లకు రావడానికి రైలు పట్టా లపై ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొందని అందోళన వ్యక్తం చేశారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి దశాబ్ది ఉత్సవ వేడుకలకు పెట్టే వధా ఖర్చులకు బదులు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఖర్చు చేయాలని హితవు పలికారు. రానున్న ఎన్నికలలో బీఎస్పీ అధికారంలో వస్తే వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాదికంగా నిర్మాణం చేసి రాంపురం ప్రజలకు అండగ ఉంటని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్ పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, నాయకులు వాగ్య, రాం కుమార్, నవీన్, సంపత్, బ్రిడ్జి సాధన కమిటీ నాయకులు కొమరాజు జగదీష్, రామగిరి శ్రీను, ఆడెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి వెంకటరెడ్డి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు గ్రామంలో మాజీ మంత్రి రాం రెడ్డి వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థంగా జిపియల్ యూత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్ల-బయ్యారం రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చరణ్ రెడ్డి,ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు గుండెబోయిన నాగమణి లు హజరై మాట్లాడారు.నేటి యువత స్మార్ట్ ఫోన్, కంప్యూటర్ లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారని మానసిక ఉల్లాసానికి, శారీరక దఢత్వానికి ఎంతో దోహదం చేసే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు.గ్రామీణ స్థాయిలలో నిర్వహిస్తున్న ఇలాంటి క్రీడల పోటిలలో పాల్గొని మరింత స్థాయికి ఎదిగి క్రీడలలో మెరుగ్గ రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలక బాబు, జనార్ధన్, రామారావు ,కష్ణ,నియోజక వర్గ యూత్ నాయకులు సాంబశివరావు, కామేపల్లి మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం ఇవ్వండి

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ ఆవిర్భవ ఉత్సవాలకు ముందు ముఖ్యమంత్రి ప్రకటించిన పంట నష్ట పరిహారం డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో వెయ్యాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 2 నుండి 20 రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడమే కాకుండా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి కేటాయింపులు చేశారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు వారంలో నష్టపరిహారం ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి జిల్లాల్లో ప్రకటించి రెండు నెలలు అయిందని ఇంతవరకు నష్టపరిహారం గురించి మంత్రులు ఎమ్మెల్యేలు మాట్లాడడం లేదన్నారు. రైతులకు పరిహారం ఇవ్వడానికి లేని డబ్బులు సంబరాలకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు . దశబ్దంలో దశబ్దం అభివద్ధి అంటున్నారు కానీ దశబ్దంలో వేలకోట్లు రూపాయలు పంట నష్టం జరిగితే పైసా ఇవ్వలేదన్నారు రాష్ట్రంలో పంటల బీమా పథకమే లేదన్నారు కంట్లో కన్నీళ్లు గుండెల్లో బండెడు బాధతో ఉన్న రైతులు సంతోషంగా ఉత్సవాలలో ఎలా పాల్గొంటారని ఆయన అన్నారు .కొనుగోలు కేంద్రాలలో దాన్యం రైతులు మొక్కజొన్న రైతులు నెలలో తరబడి పడిగాపులు కాస్తున్నారని వర్షాలు తడిసిపోతుంటే ఆందోళన చెందుతున్నారని కాంటాలు , ట్రాన్స్పోర్ట్ లేక రైతులు అరిగోస పడుతుంటే ఉత్సవాలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. సంబరాలకు ముందే నష్టపోయిన రైతులకు నష్టపరిహారంం కట్టించాలని వెంటనే దాన్యం మొత్తం కొనుగోలు చేసి, ఈ సంబరాల్లోనే రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.